విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

జగనన్న సురక్ష విజయవంతానికి అధికారులు కృషి చేయాలి

విశాలాంధ్ర-భీమవరం : జగనన్న సురక్ష కార్యక్రమం విజయవంతానికి సంబంధిత అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదేశించారు.గురువారం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డితో కలిసి జగనన్న సురక్ష విధివిధానాలపై సంబంధిత అధికారులు, సిబ్బందికి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష విధి విధానాలను పూర్తిగా ఆకళింపు చేసుకుని ప్రజల అవసరాలకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి సంబంధిత సిబ్బంది కృషి చేయాలన్నారు. జూన్ 23న ముఖ్యమంత్రి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. జూన్ 24 నుండి వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి కార్యక్రమాన్ని వివరించడంతోపాటు వారికి అవసరమైన సర్వీస్ లను నమోదు చేసుకుని సిద్ధంగా ఉంచాలన్నారు. నాలుగు వారాల పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి కె.సిహెచ్ అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

సారా నిర్మూలనకు చర్యలు

విశాలాంధ్ర - లింగపాలెం : చింతలపూడి ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని చింతలపూడి, లింగపాలెం, కామవరపుకోట, టి.నరసాపురం మండలాల్లో ఎస్ఇబీ సిబ్బంది సారా తయారీ, అమ్మకాలపై విస్తృతంగా దాడులు నిర్వహిస్తున్నామని సీఐ సాయి స్వరూప్ తెలిపారు. ఈ దాడులకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. గత 15 రోజులుగా నిర్వహించిన దాడుల్లో 22 కేసులు నమోదు చేసి 29 మందిని అరెస్టు చేసినట్టు తెలిపారు. జరిపిన దాడుల్లో 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకుని 2 వేల 600 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశామని అన్నారు. నాగిరెడ్డిగూడెం, దేశవరం, తూర్పుయడవల్లిలలో వ్యూహాత్మకంగా దాడులు నిర్వహించినట్టు వెల్లడించారు. నాగిరెడ్డిగూడెం, కామవరపుకోట, చింతలపూడి, బొర్రంపాలెంలలో ఒక్కొక్కరిపై పీడీ యాక్టులు నమోదు చేసి నలుగురిని ఈ యాక్టులో అరెస్టు చేసినట్టు వివరించారు. చింతలపూడి సర్కిల్ పరిధిలో గతంలో కంటే 70 శాతం సారా తయారీ, విక్రయాలను నిరోధించగలిగామని అన్నారు. ఈ సర్కిల్ పరిధిలో పూర్తిగా సారా విక్రయాలను నిరోధించాలనేది లక్ష్యంగా పెట్టుకుని దానికి అనుగుణంగా కార్యాచరణతో ముందుకువెళుతున్నామని తెలిపారు. సారా అమ్మకాలు, తయారీని నిర్మూలించటాన్ని చాలెంజ్‌గా తీసుకున్నామని, దీనికి ఎస్ఐలు దుర్గాప్రసాద్, బాలాజీ, సిబ్బంది సహకరిస్తుండటంతో నిబద్ధతతో ముందుకెళుతున్నామని సీఐ వెల్లడించారు. తమ లక్ష్య సాధనకు ఎస్పీ నక్కా సూర్య చంద్రరావు సహకరిస్తూ, పలు సూచనలు చేస్తున్నామని అన్నారు. చింతలపూడి ఎక్సైజ్ పరిధిలోని సారా రహితంగా చేసేందుకు ప్రజల నుంచి సహకారం తీసుకుంటున్నామని సీఐ తెలిపారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం గోపినాధపట్నం గ్రామ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష పథకంపై సచివాలయ సిబ్బందికి వాలంటీర్లకు అవగాహన నిర్వ హించారు. మండల ప్రత్యేకాధికారి రమణ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారు ఇంకనూ మిగిలిన వారు ఉంటే గుర్తించాలన్నారు. జనన,మరణ, కుల,ఆదాయ మొదలగు 11 రకాల ధృవపత్రాలు ఉచితంగా అందజేయుట జరుగునని తెలిపారు. ఎంపీడీవో ఆంజనేయ బాబు, సర్పంచ్ పుత్సకాయల విష్ణు మూర్తిలు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుకల పంపిణీ

విశాలాంధ్ర-ఉంగుటూరు : విద్యాభి వృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఉంగుటూరు మండల ఎంపీటీసీ ఛాంబర్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యుడు బందారు నాగరాజు అన్నారు. ఉంగుటూరు మండలం నారాయణ పురం ఎంపీపీ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు జగనన్న విద్యా కానుకను నాగరాజు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైసీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఉప తహశీల్దార్, ఉప సర్వేయర్ల నియామకం

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం తహశీల్దార్ కార్యాలయంలో ఉప తహశీల్దార్‌గా కె.సునీత బాధ్యతలు స్వీకరించారు. కైకలూరులో డీఎం సివిల్ సప్లయి కార్యాలయంలో పనిచేస్తున్న ఈమెను లింగపాలెంకు బదిలీ చేశారు. మండలంలో రీసర్వే జరుగుతున్న నేపథ్యంలో ఉప తహశీల్దార్ సర్వేయరుగా ఎం.భాస్కర్‌ను నియమించారు. కలెక్టర్ కార్యాలయంలో పనిచేస్తున్న ఈయనను లింగపాలెంకు బదిలీ చేశారు. ఈయన తన విధుల్లో జాయిన్ అయ్యారు. వీరిద్దరు నియామకం వల్ల తహశీల్దార్ కార్యాలయంలో ఈ ఉద్యోగుల భర్తీ వల్ల ప్రజలకు ప్రయోజనం ఉంటుందని పలువురు పేర్కొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : విద్యార్థులు చదువులలో మంచి ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహిం చాలని ఎంపీపీ గంజిమల రామారావు పేర్కొన్నారు. గురువారం బయ్యాన గూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద విద్యార్థినీ విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లను ఎంపీపీ రామారావు, గ్రామపంచాయతీ సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ రామారావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న ముఖ్యమంత్రి జగన్ విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.సర్పంచ్ లింగిశెట్టి అనంతలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా సకల సౌకర్యాలు కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలను ముఖ్యమంత్రి అభివృద్ధి చేయడం జరిగిందని, ప్రతి సంవత్సరం విద్యార్థుల తల్లుల ఖాతాలలో అమ్మ ఒడి నగదును జమ చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, ఎస్ఎంసి చైర్మన్ పువ్వలసరి రాంబాబు, కోరుకొండ పోసి రత్నం, కంభంపాటి బుజ్జిబాబు, ఉప సర్పంచ్ కోరుకొండ లలిత వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

24న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-టి నరసాపురం: టి నరసాపురం మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 24వ తేదీన నిర్వహించనున్నట్టు మండల అభివృద్ధి అధికారి బిఎస్ఎల్ మంగా కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.మండల పరిషత్ అధ్యక్షురాలు దారబోయిన లక్ష్మి అధ్యక్షతన నిర్వహించే సర్వ సభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించ బడుతుందని, సంబంధిత అధికారులు తమ శాఖల్లో సాధించిన ప్రగతి నివేదికలో సమావేశానికి హాజరు కావాలని ఆమె తెలిపారు.

భూ రీసర్వే పనులు వేగవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో భూమి రీ సర్వే పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరు ప్రసన్న వెంకటేష్ కలెక్టరేట్లోని గౌతమి సమావేశం మందిరం నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి కలసి సబ్ కలెక్టర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసీ ల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవన నిర్మాణాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, వివిధ శాఖల జిల్లా అధికారులు అందరూ క్షేత్రస్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకొని నిర్దేశించిన గడువులోపు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కలెక్టరు అధికారులను ఆదేశించారు. భూ రీ సర్వే పనులు వేగవంతం చెయ్యాలని, పూర్తిచేసిన భూ రీసర్వే వాటికి గ్రామ సచివాలయంలో రిజిస్ట్రేషన్ చేయించిన వాటిపై, కొల్లేరు రీ సర్వే , టవర్స్ ఏర్పా ట్లపై గుర్తించిన ల్యాండ్ పై, హౌసింగ్ వంద రోజులు టార్గెట్ ను కొంతమంది పూర్తి చేశారని కొంతమంది పూర్తి చేయలేదని దీని గల కారణాలపై, హైకోర్టుకు సంబంధించిన ప్రభుత్వ శాఖల కేసులు, ఏఎన్ఎంల ఫీడ్ బ్యాక్,ఎన్సీడీ సర్వే గురించి, ముఖ ఆధారిత హాజరు అమలు, జిల్లాలోని కంటి వెలుగు క్రింద ఆపరేషన్ నివేదిక, మహా ప్రస్థానం వాహనం రవాణానివేదిక, స్కూలు పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు సంబంధించిన రక్తహీనత, రక్తహీనతను తగ్గించ దానికి చేపట్టవలసిన చర్యలపై,జిల్లాలో ఆణి ముత్యాలు, విద్యా కానుక నివేదిక, జీజీఎంపి వైయస్సార్ భీమా పథకం, జగనన్నకు చెబుదాం అంశాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో కలెక్టర్ సమీక్షించి తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏవిఎస్ఎస్ మూర్తి, ఏడి సర్వే వెంకటేశ్వరరావు, హౌసింగ్ పిడి నరసింహా రావు, డిఆర్డిఎ పిడి విజయరాజు, డి ఎం హెచ్ వో డాక్టర్ ఆశా, ఐసి డిఎస్ పిడి పద్మావతి ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

- రాష్ట్ర ఎస్‌సి కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద్ ప్రకాష్

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరులో యాసిడ్ దాడికి గురై తీవ్రంగా గాయపడిన ఏలూరు విద్యా నగర్ కు చెందిన యడ్ల ఫ్రాన్సిక విజయవాడ మణిపాల్ ఆసు పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర ఎస్‌సి కమిషన్ సభ్యులు చెల్లెం ఆనంద్ ప్రకాష్, ఏలూరులోని విద్యానగర్ లో నివాసముంటున్న మృతురాలు తల్లిదండ్రులను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆనంద్ ప్రకాష్ పాత్రికేయులతో మాట్లాడుతూ అట్రాసిటీ కేసు నమోదు చేయడం వల్ల బాధితురాలు కుటుంబానికి చట్టప్రకారం రావలసిన ఆర్థిక సహకారాన్ని త్వరితగతిన అందజేయడానికి ప్రభుత్వ యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యాసిడ్ దాడిలో మృతి చెందిన ఫ్రాన్సికకు నాలుగు సంవత్సరాల కూతురు పోషణ నిమిత్తం మేజర్ అయ్యేంతవరకు ప్రతి నెల 5 వేలు గార్డియన్‌గా ఉన్న అమ్మమ్మకు సొమ్మును అందజేయడం జరుగుతుందని అన్నారు. మాజీ ఉప ముఖ్యమంత్రి స్థానిక శాసనసభ్యులు ఆళ్ళ నాని, జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, జిల్లా ఎస్పి మేరీ ప్రశాంతి , దళిత నాయకులు తక్షణమే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకురాగా, ముఖ్యమంత్రి జగన్ మానవతా దృక్పథంతో స్పందించి విజయవాడ మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆమెకు మెరుగైన వైద్యం కోసం రూ.20 లక్షలు మంజూరు చేయించారని ఇది ముఖ్యమంత్రి జగన్ కి దళితుల పట్ల వారికి ఉన్న శ్రద్ధ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఈ శ్రీనివాసరావు, తాసిల్దార్ సోమశేఖర్, డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్ బాబు 24వ డివిజన్ కార్పొరేటర్ నిర్మల, దళిత నాయకులు మేతర అజయ్ బాబు, అజయ్, కందుల రమేష్ ,సానాస రమణ కట్టుపురి రంగారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూరు శాతం సమస్యల పరిష్కారానికి జగనన్న సురక్ష

- ఇంటింటికి వెళ్ళండి... డిప్యూటీ సీఎం కొట్టు

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: నూటికి నూరు శాతం ప్రజా సమస్యలు పరిష్కరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ జగనన్న సురక్ష కార్యక్రమానికి రూపకల్పన చేశారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ పేర్కొన్నారు తాడేపల్లిగూడెం నియోజకవర్గం వైకాపా కార్యాలయంలో గురువారం పార్టీ శ్రేణులకు జగనన్న సురక్ష పై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ శుక్రవారం నుంచి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి మాట్లాడినప్పుడు వారు చెప్పే సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి వారం రోజులు అనంతరం సచివాలయంలో ఒకరోజు శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశం లో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాసరావు, తాడేపల్లిగూడెం ఎంపీపీ పి. శేషులత, నియోజక వర్గంలోని సొసైటీ చైర్మన్లు, గ్రామ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విద్యకు అగ్రపీఠం

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : వైసీపీ ప్రభుత్వంలో విద్యకు అగ్ర పీఠం వేస్తున్నామని, విద్యార్థుల చదువుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని జడ్పిటీసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి పేర్కొ న్నారు. రాజవరం గ్రామంలో ఉన్న వి ఎస్ ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు జడ్పిటీసి సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, రాష్ట్ర సర్పంచ్ ఛాంబర్ ఉపాధ్యక్షుడు, గ్రామ పంచాయతీ సర్పంచ్ ఏలేటి చిన్న తుక్కయ్య, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు చేతుల మీదగా జగనన్న విద్యా కానుక కిట్లను విద్యార్థినీ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ విద్యార్థులు చదువుల కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటూ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ వంకదారి కృష్ణమూర్తి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ ఏలేటి రాజు, శ్రీరంగ నిలయం విస్సు బాబు, తమిర్చి బ్రహ్మయ్య ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వలంటీర్లు ప్రతిరోజూ హాజరుకావాలి

విశాలాంధ్ర-ముసునూరు: గ్రామ సచివాలయంలో పనిచేసే వాలంటీర్లు ప్రతి రోజు హాజరుకావాలని నూజివీడు డివిజన్ సబ్ కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్రన్ మండలాధికారులను ఆదేశించారు.గురువారం మండలం లోని ముసునూరు మండలపరిషత్ కార్యాల యంలో ఎంపిడిఓ జి.రాణి, మండలప్రత్యేకాధికారి నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్‌రాజేంద్రన్‌ల ఆధ్వర్యంలో మండల శాఖాధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ జగనన్న సురక్ష పథకాల పై గ్రామ సచివాలయాల్లో ఏ రోజు జరిగే కార్యక్రమం పై ఆ రోజు ఆ సచివాలయంలో నోటీసు బోర్డులో పెట్టాలని, విలేఖర్లకు సమాచారం ఇవ్వాలని, టాం టాం వేయిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దాసరి సుధ, ఎంపిడిఓ జి.రాణి, ఎస్ఐ యం.కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, NOOLI LALITHA RAJASEKHAR S/o NOOLI LAKSHMI NARASIMHA SWAMY, Resident of D.No. 24-10-23, Flat No.302, Sita Mansion, D.N.R. College Road, Srirampuram, Bhimavaram Mandal, W.G.Dist, AP-534202, Have Changed My Name from NULI LALITHA RAJASEKHAR (Old Name) to NOOLI LALITHA RAJASEKHAR (New Name), Hence After All my Documents (Passport etc..) and Correspondence will Continue with my New Name NOOLI LALITHA RAJASEKHAR.

గోద్రెజ్ అగ్రోవేట్ లిమిటెడ్ సంస్థను వర్చువల్‌గా ప్రారంభించిన సిఎం జగన్

విశాలాంధ్ర-చింతలపూడి: చింతలపూడి మండలంలోని చింతంపల్లి గ్రామంలో గోద్రెజ్ అగ్రోవేట్ లిమిటెడ్ సంస్థను ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి వర్చ్యువల్ విధానంలో ముఖ్యమంత్రి జగన్ గురువారం నాడు ప్రారంభించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్లాంట్ కు అనుమతి ఇచ్చిన 9 నెలలలోనే యూనిట్ ప్రారంభించడం పై ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. రూ.100 కోట్ల పెట్టుబడితో మరియు రోజుకు 400 టన్నుల సామర్థ్యంతో ఎడిబుల్ ఆయిల్ రిఫైనింగ్ యూనిట్, 200 టన్నుల సామర్థ్యంతో సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్షన్ యూనిట్ ప్రారంభమైన ఈ సంస్థ ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు రావడం ఎంతో సంతోషంగా ఉందని అయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా 9 నెలలోనే ప్లాంట్‌కి అనుమతి ఇచ్చేందుకు కృషి చేసిన అధికారులందరిని ముఖ్యమంత్రి అభినందించారు .జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రూ.100 కోట్ల పెట్టుబడితో కేవలం 9 నెలలలోనే ప్రారంభించిన 400 టన్నుల సామర్థ్యంగల ఎడిబుల్ ఆయిల్ రిఫైనింగ్ యూనిట్ ద్వారా ప్రత్యక్షంగా 120 మందికి, పరోక్షంగా 8000 మందికి ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. .చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా మాట్లాడుతూ రాష్ట్రంలో 1425 కోట్లతో 4 మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రారంభించడం ఒక గొప్ప కార్యక్రమం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్,జి ఎం ఇండస్ట్రీస్ డిపార్ట్మెంట్ ఏసుదాస్,ఉద్యానవన శాఖ డి డి రామ్ మోహన్ , ఎమ్మార్వో కృష్ణ జ్యోతి,ఎంపీడీఓ మురళీకృష్ణ, ఎంపిపి రాంబాబు, జెడ్పిటిసి నీరజ, చింతలపూడి ఏఎంసి చైర్మన్ జానకి రెడ్డి ,సర్పంచ్లు మల్లేశ్వరి,రామకృష్ణ ,గోద్రెజ్ అగ్రోవేట్ జీఎం సాజు మాత్యు,డి జి ఎం హెచ్ ఆర్ ప్రవీణ్ ,డి జి ఎం ఫైనాన్స్ శ్రీనివాస్ ,రైతులు పాల్గొన్నారు.

తొమ్మిదేళ్లలో అనేక సంక్షేమ పథకాల అమలు

విశాలాంధ్ర -భీమవరం : కేంద్ర ప్రభుత్వం గత తొమ్మిదేళ్ళ లో అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేసిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డాక్టర్ భారతి ప్రవీణ్ పవార్ తెలిపారు. గురువారం స్థానిక భీమవరం విష్ణు కాలేజీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి డా.భారతి ప్రవీణ్ పవార్ హాజరయ్యారు. మీడియా సమావేశంలో కేంద్ర మంత్రి మాట్లాడుతూ ప్రవాస్ యోజనలో బాగంగా నర్సాపురం పార్లమెంట్ పరిదిలో పర్యటించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం తొమ్మిదేళ్ళ లో అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నదన్నారు. పత్రికా విలేఖరుల సమావేశంలో బిజెపి నాయకులు బి.హెచ్ శ్రీనివాస వర్మ, పాకా సత్యనారాయణ, నార్ని తాతాజీ, చరణాల మాలతి రాణి, ఉమామహేశ్వరాజు, తదితరులు పాల్గొన్నారు.

సొమ్ము కాజేశారు ఇప్పించండంటూ కలెక్టర్, ఎమ్మెల్యేకు విన్నపం

విశాలాంధ్ర - లింగపాలెం : కష్టపడి కూడబెట్టుకున్న సొమ్ముపై కన్నేసి అధిక వడ్డీలిస్తామని నమ్మించి తీసుకున్న సొమ్మును ఎగకొట్టి తిరుగుతున్న ఇద్దరి నుంచి తమ సొమ్మును ఇప్పించాలని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎమ్మెల్యే ఎలీజా, సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రను బాధితులు కోరారు. ధర్మాజీగూడెంకు చెందిన ఒక ఉద్యోగి కష్టజీవుల నుంచి దాదాపు రూ. 2.50 కోట్లు, మరో వ్యక్తి ఉద్యోగం లేకుండా ఉద్యోగమిస్తానంటూ నమ్మించి అప్పుగా డబ్బు తీసుకున్నారు. వీరు తీసుకున్న డబ్బుకు కొద్దినెలలు ఠంచనుగా ప్రతీనెలా వడ్డీ చెల్లించటంతో అనేక మంది వీరికి అప్పుగా డబ్బులిచ్చారు. ధర్మాజీగూడెంలోని వందల మంది కష్టజీవులు వీరికి డబ్బును అప్పుగా ఇచ్చారు. డబ్బు తీసుకున్న వ్యక్తులు ఆస్తులు కూడాబెట్టుకుని అప్పు ఇచ్చిన వారికి ఎగనామం పెట్టారు. దీంతో బాధితులు బావురమన్నారు. అప్పు ఇచ్చిన వారి ఇళ్ళ చుట్టూ తిరిగినా ప్రయోజనం లేదు. ఈ సంఘటనలను విశాలాంధ్రలో లక్షలు కాజేసిన ప్రబుద్ధుడంటూ 2020 అక్టోబరు 1న, లక్షలు కాజేసిన ప్రబుద్ధులు సంగతి తేల్చండంటూ 2022 ఫిబ్రవరి 4న, కష్టజీవుల సొమ్ముకాజేశారంటూ 2022 నవంబరు 28న, వీటితోపాటు పలు కథనాలతో బాధితుల గోడును వెలుగులోకి తేవటం జరిగింది. స్థానికంగా పలువురు పెద్దలు డబ్బు ఇవ్వాలంటూ డబ్బులు తీసుకున్న వారిని అడిగారు. డబ్బు ఇస్తాం కొంత గడువు ఇవ్వాలన్నారు. గడువు ఇచ్చారు. ఇది దాటి చాలా కాలం అవుతుంది. కాని బాధితులకు న్యాయం జరగలేదు. వీరిలో ఒక కట్లు తీసుకున్న ఉద్యోగి వెళ్ళిపోయాడు. ఇతని ఆచూకీ లేదు. లక్షలు తీసుకున్న మరో వ్యక్తి ఊళ్ళోనే ఉంటూ దర్జాగా తిరుగుతున్నాడు. తమ ఇంటి అవసరాల కోసం కూడా బెట్టుకుని అప్పు ఇచ్చిన బాధితులు అధికారులను ఆశ్రయించారు. సీతానగరం పామాయిల్ ఫ్యాక్టరీలో జరిగిన సమావేశంలో పాల్గొనటానికి గురువారం వచ్చిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఉప కలెక్టర్‌కు తమ గోడు వినిపించారు. బాధితులు తరపున సొసైటీ చైర్‌పర్సన్ ఉప్పలపాటి వరప్రసాద్, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మట్టా సురేష్ అధికారులను ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఉప కలెక్టర్ న్యాయం చేస్తామని పూర్తి వివరాలు అందచేయాలని, దీని కోసం కలెక్టర్ కార్యాలయానికి రావాలని తెలిపారు. అధికారులు, ఎమ్మెల్యే జోక్యంతో ఇప్పుడైనా తమకు న్యాయం జరుగుతుందని బాధితులు ఆశపడుతున్నారు.

ఎల్ఐసి సహకారంతో ఉచిత వైద్యసేవలు

విశాలాంధ్ర-మండవల్లి: యోగాతో రుగ్మతలను నివారించి ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవచ్చని జీవిత భీమా సంస్థ కైకలూరు బ్రాంచి మేనేజర్ డి. కృష్ణకుమారి అన్నారు.అంతర్జీతీయ యోగా దినోత్సవం సందర్భంగా నియోజకవర్గంలోని ఎల్ఐసి కార్యాలయంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ నిత్యజీవితంలో ప్రతి ఒక్కరు వారివారి రంగాల్లో చేసే పనుల్లో వత్తిళ్లు ,సవాళ్లు ఎదుర్కొంటారని యోగాతోనే వ్యాధులు బారినపడకుండా ఆరోగ్యవంతంగా ఉండవచ్చన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వైద్యశిబిరం నిర్వహించగా ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంటు రాంబాబు, డాక్టర్ కీర్తి, డాక్టర్ పృధ్వీరాజ్ ఉచిత వైద్యసేవలు అందించారు.ఎల్ఐసి వారి సహకారంతో పాలసీదారులకు, ఉద్యోగులకు,ఏజంట్లకు షుగరు,బిపి పరీక్షలు నిర్వహించి తగు సూచనలు అందించారు. కార్యాలయంలో యోగా తరగతులు నిర్వహించగా మేనేజర్ కృష్ణకుమారి కార్యక్రమాలను పర్యవేక్షించారు.

26న సీపీఐ మహాసభ జయప్రదం చేయండి

విశాలాంధ్ర - వేలేరుపాడు : పోలవరం నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నిర్వహించే మహాసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ముంపు మండలాల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వేలేరుపాడు సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి బాడిస రాము అధ్యక్షతన గురువారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం వద్ద ఈనెల 26న సిపిఐ 7 మండలాల నిర్వాసితులతో మహాసభను నిర్వహిస్తుందని తెలిపారు. అనేక ఏళ్లుగా నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్యాకేజీ పునరావాసం ఇవ్వకుండా ఏళ్ల తరబడి గోదావరి వరదలకు ముంపు గ్రామ ప్రజలను నిలువునా ముంచుతున్నారని అన్నారు. నిర్వాసిత సమస్యలు ప్రభుత్వాలకు తెలిసేలా మహాసభ జరగాలని ఆకాంక్షించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితుల జీవితాల్లో మార్పు లేదన్నారు. చట్ట ప్రకారం వారికి ఇవ్వవలసిన కూడా సరైన సమయంలో సక్రమంగా అందించకపోవడం ప్రభుత్వాల అసమర్థ పాలనకు నిదర్శనం అన్నారు. ప్రతి నిర్వాసితునికి న్యాయం జరగాలని సిపిఐ అనేక పోరాటాలు చేసే విషయాన్ని గుర్తు చేశారు. .మహాసభకు సిపిఐ జాతీయ నాయకులుతో పాటు వివిధ పార్టీల జాతీయ నాయకులు పాల్గొంటారని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ బండి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎండి మునీర్, ఏపీజీఎస్ జిల్లా కార్యదర్శి కారం ధారయ్య, రామవరం సర్పంచ్ పిట్ట ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్ర మధు, పిట్ట వీరయ్య, కరటం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుని చెంతకే బ్యాంకింగు సేవలు

విశాలాంధ్ర-మండవల్లి: ఇండియన్‌బ్యాంక్ వినియోగదారులకు అవసరమైన బ్యాంకింగు సేవలన్నీ ఇంటివద్దనే సిబ్బంది అందిస్తూ ఖాతాదారు లకు మెరుగైన సేవలతో వారి ఆదరాభి మానాన్ని చూరగొంటు న్నామని ఇండియన్‌బ్యాంకు జోనల్‌మేనేజర్ వి.వి.ఆర్.కె. సుబ్రహ్మణ్యం అన్నారు. గురువారం మండవల్లి ఇండియన్ బ్యాంకు శాఖను సందర్శించి రికార్డులు పరిశీలించి ఖాతాదారులకు అందుతున్న సేవలపై ఆరాతీశారు.ఈసందర్భంగా జోనల్ మేనేజరు మాట్లాడుతూ కృష్ణా,ఎన్టీఆర్ జిల్లాలతో పాటు ఏలూరు జిల్లాలలోను కొంత భాగం లో 58 బ్రాంచిలున్నాయని త్వరలో మరో నాలుగు నూతన శాఖలను ఏర్పాటు చేయనున్నామన్నారు.కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని సకాలంలో పరిహారం అందిస్తున్నామన్నారు.ఖాతాదారుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యం ఇస్తు సకాలంలో వ్యక్తిగత రుణాలు మంజూరు చేస్తున్నామన్నారు. పరిశ్రమలకు అర్హతను బట్టి పదినుండి నలభైకోట్ల వరకు రుణాలు అందిస్తున్నామని ఆక్వా సాగుకు రుణాలు పెద్ద మొత్తంలో అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.గృహ నిర్మాణాలకు,విద్యార్థుల ఉన్నత చదువులకు రుణాలిస్తున్నామని మండవల్లి శాఖ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసి సిబ్బందిని అభినందించారు.

తల్లి పై దాడి చేసిన కొడుకు పై కేసు నమోదు

విశాలాంధ్ర-టీ నరసాపురం: కొబ్బరి మట్టతో తల్లి పై దాడి చేసిన కొడుకుపై కేసు నమోదు చేసి నట్లుగా ఎస్ఐ కె సతీష్ కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం బొర్రంపాలెం గ్రామానికి చెందిన పడమట సుబ్బాయమ్మ, తన కుమారుడు ఆంజనేయులుకు అడిగినప్పుడల్లా పింఛను, డ్వాక్రా డబ్బులు ఇవ్వడంలేదని ఈ నెల 14 వ తేదీన కొబ్బరి మట్టతో ఇష్టమొచ్చినట్టు కొట్టగా సుబ్బాయమ్మకు రక్త గాయాలు కావడంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రి నుంచి వచ్చిన ఫిర్యాదుతో ఎస్ఐ కె.సతీష్ కుమార్ గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు కళ్ళజోళ్ల పంపిణీ

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం పిప్పర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పిప్పర, కేశవరం హై స్కూల్ లలో గత నెలలో డాక్టర్ వై యస్ ఆర్ కంటి వెలుగు కార్య క్రమం లో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం వున్న విద్యార్థులకు ప్రభుత్వం వారిచే ఉచితంగా కళ్లజోళ్లు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా పిప్పర పీహెచ్ సి వైద్య అధికారిణి డాక్టర్ కె.ప్రియాంక మాట్లాడుతూ కంటి విషయం లో ప్రతిఒక్కరూ శ్రద్ధ తీసుకుని ఆకుకూరలు పండ్లు తీసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ-2 జి.బాలయ్య , హై స్కూల్ హెచ్ఎం ఆర్.రవి కుమార్,సి. హెచ్. ఓ జె విల్సన్ బాబు , నేత్ర వైద్యాధికారి ఐ శ్రీనివాస్, ఆరోగ్య సహాయకుడు నామాలరాజు,హెచ్.వి. సుబ్బలక్ష్మి, పిడి సత్య నారాయణ, ఏ ఎన్ ఎం లు, ఎం.ఎల్ హెచ్ పి లు, ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర -కైకలూరు : పేద విద్యార్థినీ విద్యార్థుల అభ్యున్న తే ప్రభుత్వ లక్ష్యం అని ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్ అన్నారు. శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు ఆదేశాల మీద స్థానిక మండల విద్యాశాఖాధి కారి కార్యాలయం లో నాడు-నేడు కార్యక్రమాల పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి అడివి కృష్ణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చాలనే లక్ష్యం తో పేద విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయం గా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ఎండీ జహీర్, మండల విద్యాశాఖాధికారి డి. రామారావు,రెండవ మండల విద్యాశాఖాధికారి శ్రీనివాస్, పంచాయతీరాజ్ ఇంజనీర్ సాధిక్ బాషా, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామాంజనేయులు మాస్టారుకు సత్కారం

విశాలాంధ్ర -కైకలూరు : మండలంలోని సర్వాయపాలెంలో ఎంపిపిఎస్ పాఠాశాలలో సుదీర్ఘకాలం పనిచేసిన గంగుల వి. ఎస్. రామాంజనేయులు ప్రమోషన్‌పై మండవల్లి మండలం చింతపాడు జడ్పీ హైస్కూల్‌కి వెళ్లారు. ఈ సందర్భంగా సర్వాయిపాలెం ప్రాథమిక పాఠశాల లో ఉపాధ్యాయ సిబ్బంది గ్రామ విద్యా కమిటీ, తల్లిదండ్రులు, గ్రామస్తులు అందరూ కలిపి ఈ ఉపాధ్యాయునికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ పాఠశాల సిబ్బంది గాయత్రీ దేవి,కరీమున్నీసా, గ్రామ మాజీ సర్పంచి దశరథ రామయ్య, విద్యా కమిటీ చైర్మన్ విద్యా కమిటీ మెంబర్లు గ్రామస్తులు మరి ఉపాధ్యాయులు సముద్రుడు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - కలిదిండి: అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్థిక సాయం అందజేసింది. గురువారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో పేరం కొండయ్య, పేరం సత్యనారాయణ, పేరం నాగబాబులకు చెందిన గృహాలు ఈ నెల 15న అగ్ని ప్రమాదంలో మూడు కుటుంబాలకు చెందిన ఇళ్లు అగ్నికి ఆహుతయ్యాయి. అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన నిరాశ్రయులైన కుటుంబాలవారికి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ వారు బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ పెట్టేటి వివేకానంద, అధ్యక్షులు గోదావరి సత్యనారాయణ, ట్రెజరర్ చెన్నం శెట్టి కృష్ణ, సభ్యులు ఇంటి సత్యనారాయణ, సిహెచ్. బాలకృష్ణ, చినిమిల్లి ఏసుబాబు, మారు బోయిన రత్న రావు, మావులూరి బాబురావు, క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-పోడూరు : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తును అందించడమే సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఎమ్మెల్సీ ,పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి కవురు శ్రీనివాస్ అన్నారు. జమ్ము నిఖిలేష్ 22వ జయంతి సందర్భంగా జిన్నూరు గ్రామంలోని వైఎస్ఆర్ జడ్పీ హైస్కూల్లో నిఖిలేష్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రథమ, ద్వితీయ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 537 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచిన యర్రంశెట్టి పవన్ వెంకట సాయి కు రూ. 10వేల నగదు, 460 మార్కులతో రెండవ స్థానంలో నిలిచిన బొంతు నీరజ్‌కు రూ. 7500 నగదు , 449 మార్కులతో మూడవ స్థానంలో నిలిచిన కేతా జ్యోతిష్మాకు రూ.5వేల నగదు తో పాటు నిఖిలేష్ మెమోరియల్ ప్రతిభా అవార్డులను ఎమ్మెల్సీ శ్రీనివాస్ , నిఖిలేష్ తల్లిదండ్రులు అయిన గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్సీ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజం పట్ల ఎన్నో ఉన్నత ఆశయాలు కలిగిన జమ్ము నిఖిలేష్ చిన్న వయసులోనే ఈ లోకాన్ని విడిచి వెళ్లడం ఎంతో బాధాకరమన్నారు. నిఖిలేష్ కోరిక మేరకు అతని తల్లిదండ్రులు అయిన జున్నూరు గ్రామ సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు లు నిఖిలేష్ చారిటబుల్ ట్రస్ట్ ను ఏర్పాటుచేసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించటం ఎంతో అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, జున్నూరు సొసైటీ చైర్మన్ డిటిడిసి బాబు, డీ సి ఎం ఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, హెచ్ ఎం సి. హెచ్ శివజ్యోతి, ఎంపీటీసీలు భూపతి రాజు సరస్వతి , కడలి పద్మావతి, ఉపసర్పంచ్ దండు వెంకట గోపాలకృష్ణంరాజు, వైయస్సార్సీపి జిల్లా యూత్ అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్, గ్రామ కమిటీ అధ్యక్షులు భూపతిరాజు సూర్పరాజు, కార్యదర్శి మీసాల దాన వెంకట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమణలు తొలగించాలి

విశాలాంధ్ర-ఆకివీడు: ఆకివీడులోని అందే వారి బోదె పై ఆక్రమణలు తొలగించి, డ్రైనేజీలోని సిల్టు తీయించి ఐదు వార్డుల ప్రాంతాలను ముంపు బారి నుంచి కాపాడాలంటూ ఆ ప్రాంత ప్రజలు చేపట్టిన 24 గంటల ఆందోళనకు నాయకుల రంగ ప్రవేశంతో తెరపడింది. అందే వారి బోదె పై ఆక్రమణలు తొలగించడమే కాక 3 నుంచి 7వార్డుల ప్రాంతాలను ముంపు బారి నుంచి కాపాడాలని బుధవారం ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టి . వంటావార్పు చేశారు. బుధవారం సాయంత్రం వరకు ఆందోళన విరమించలేదు. నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్ విధులకు ఆటంకం కలిగిస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఆందోళనకారులపై కేసు నమోదు చేశారు. అయినప్పటికీ ఆందోళనకారులు పట్టు వీడకుండా, రాత్రి కూడా నగర పంచాయతీ కార్యాలయం వద్ద నిద్ర చేశారు. గురువారం ఈ ప్రాంతానికి తెలుగుదేశం, జనసేన నాయకులు వచ్చి ఆందోళనకు సంఘీభావం ప్రకటించారు. టిడిపి మండల అధ్యక్షుడు మాజీ ఏఎంసీ చైర్మన్ మోటుపల్లి ప్రసాద్, జనసేన పార్టీ ఉండి నియోజకవర్గం ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు, లు నగర పంచాయతీ కమిషనర్ కృష్ణమోహన్ తో చర్చించారు వార్డు సమస్యలపై ఆందోళన చేస్తున్న వారిపై పోలీసు కేసులు పెట్టడం సరికాదన్నారు. చర్చలు అనంతరం అందే వారి బోదె లోని సిల్ట్ పూర్తిస్థాయిలో పది రోజుల్లో తొలగించే ఏర్పాటు చేస్తామని. అలాగే బోదె పై అక్రమణలను సర్వే చేస్తామని . పోలీస్ కేసులు వెనక్కి తీసుకుని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బొల్లా వెంకట్రావు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొటికలపూడి తాతాజీ, మాజీ సర్పంచ్ గొంట్ల గణపతి, కిమిడి నాగరాజు, గంధం ఉమా,కౌన్సిలర్లు బత్తుల శ్యామల, బొల్లా వీర శ్వేత, నేరెళ్ల ప్రసన్న, ఎండి అజ్మల్, దూబ సురేష్, గవరలక్ష్మి, జిమ్ అనిల్, నరహరశెట్టి బాబి, తదితరులు పాల్గొన్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-భీమడోలు: ప్రతి ఒక్క నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా నిర్వహిస్తున్న మినీ,మెగా జాబ్ మేళా కార్యక్రమాల సేవలను సద్వినియోగ పరుచుకోవాలని సెట్ వెల్ సిఇఓ మెహరాజ్ కోరారు. భీమడోలు గ్రామ పంచాయతీ కార్యాలయం వేదికగా యువజన సర్వీసుల శాఖ, నేషనల్ కెరీర్ సర్వీసెస్, జిల్లా ఉపాధి కల్పనా కేంద్రాల సంయుక్త ఆధ్వర్యంలో మినీజాబ్ మేళా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సుమారు 300 మంది నిరుద్యోగ యువత ఈ కార్యక్రమాలకు హాజరయ్యారు.దరఖాస్తుల పరిశీలన,, అభ్యర్థులతో ఇంటర్వ్యూ కార్యక్రమాలను ఆయా కంపెనీల ప్రతినిధులతో పాటు సెట్వెల్ సిఇఓ, ఎన్.సి.ఎ. జిల్లా కోఆర్డినేటర్ జి.ప్రవీణకృష్ణ, భీమడోలు ఎంపీడీఓ సి.హెచ్.పద్మావతిదేవి నిర్వహించారు. వీరికి స్వచ్ఛంద సంస్థ చైతన్య యువజన సంఘం అధ్యక్షుడు డాక్టర్ పాము మాన్సింగ్, రామకుర్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రజకుల సాధికార సమావేశంలో పాల్గొన్న అంగర

విశాలాంధ్ర - పాలకొల్లు: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరంలో జరిగిన బి.సి రజకుల సాధికార కమిటీ సమావేశంలో గురువారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ పాల్గొన్నారు. పలు సమస్యలపై మాట్లాడారు. అంగరతోపాటు మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, పితాని సత్యనారాయణ, మాజీ శాసనమండలి చైర్మన్ షరీఫ్ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, ఇతర టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ అంగరను ఘనంగా సత్కరించారు.

వేడంగిలో గెయిల్ ఇండియా ప్రచార బుర్రకథ

విశాలాంధ్ర-పోడూరు : గెయిల్ గ్యాస్ పైప్ లైన్‌లో లీకేజీ సమాచారం లీకేజీ గుర్తించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అన్న అంశంపై రామచంద్రపురం కు చెందిన గొర్రెల రాము బుర్రకథ బృందం గెయిల్ ఇండియా తరుపున ప్రచార బుర్రకథను గురువారం మండలంలోని మట్టపర్రు వేడంగి పోడూరు గ్రామాలలో నిర్వహించారు. ఆయా గ్రామాలలోని శివారు ప్రాంతాలలో భూమి లోపలనుండి వెళ్లిన గ్యాస్ పైప్ లైన్లు ఎప్పుడైనా లీకేజీ అవుతున్నట్లు స్థానికులు గుర్తిస్తే వెంటనే 15101 నెంబరు కు ఫోన్ చేసి సమాచారం అందించాలని బుర్రకథ ప్రచారంలో కథకులు కోరారు. పైపులు లీకేజీ స్థానికులు సమాచారంఇస్తే సమాచారం అందుకున్న అధికారులు సత్వరం అక్కడికి చేరుకుని ప్రమాద నివారణ చర్యలు చేపడతారన్నారు. సమాచారం అందించినవారు అధికారులు అక్కడికి చేరుకునే లోగా అక్కడ స్థానికులను అప్రమత్తం చేసి ఆ ప్రాంతానికి దూరంగా ఉండేలా చూడాలని, ఆ ప్రాంతములో నిప్పు అంటించకూడదని వారు సూచించారు. ప్రచార కార్యక్రమంలో గొర్రెల రాము, గొర్రెల కృష్ణమూర్తి, గొర్రెల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

గడపగడప కార్యక్రమానికి విశేష స్పందన

విశాలాంధ్ర-జీలుగుమిల్లి: ప్రజా సమస్యల పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టటం గర్వించదగ్గ విషయమని పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. గురువారం పి రాజవరం గ్రామంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయని అందని వారిని గుర్తించి వారికి పథకాలు అందేలా అధికారులు నాయకులు చూడాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎం వసంతరావు, ఎంపీపీ కే పోచమ్మ, వైసీపి మండల కన్వీనర్ గూడవల్లి శ్రీనివాసరావు, దర్భగూడెం, జీలుగుమిల్లి, ములగలంపల్లి, సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు, బోధ శ్రీనివాసరెడ్డి, ఘంటసాల గాంధీ, రాజవరం సర్పంచ్ సోయం కాంతమ్మ, మండల సచివాలయ కన్వీనర్ వనమా రామకృష్ణ,దర్భ గూడెం పంచాయతీ ఉపసర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి, జీలుగుమిల్లి ఉప సర్పంచ్ బొంతు రవితేజ, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలు లబ్దిదారులకు తక్షణమే అందజేయాలి

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే వర్మ అధ్యక్షతన టిడిపి హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలు లబ్దిదారులకు తక్షణమే అందజేయాలని పిఠాపురం టౌన్ తెలుగుదేశం పార్టీ వారం రోజులు పాటు రిలే నిరాహార దీక్షలకు పిలుపు నిచ్చింది. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పిఠాపురం పట్టణంలోని స్థానిక గోర్స రోడ్‌లో అపార్ట్ మెంట్స్ నిరుపేదలైన 874 మందికి నిర్మిస్తే వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చి నాలుగున్నారేళ్ళు గడుస్తున్న నేటికి కూడా అప్పగించలేదని, రంగులు మార్పు పేరుతో కోట్ల రూపాయలు వెనకేసుకున్నారన్నారు. ఈ అపార్ట్ మెంట్స్ డోర్స్, బిల్డింగ్ క్రాక్స్ వచ్చి చెదలు పట్టేసి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 874 మంది లబ్దిదారులకు నాలుగున్నరేళ్ళు అద్దె రూపేణ సుమారుగా 30 కోట్లు రూపాయలు నష్టపోయారని, తక్షణమే వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఎవరి ఇల్లు వారికి అప్పగించాలని డిమాండ్ చేశారు. అపార్ట్ మెంట్స్ పూర్తిగా శుభ్రం చేసి, వాటర్ సదుపాయంతో సహా వారికి అందజేయాలని డిమాండ్ చేస్తూ పిఠాపురం తెలుగుదేశం పార్టీ ఎన్నో ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడి, ర్యాలీలు చేసినా ఈ ప్రభుత్వానికి చలనం లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. తక్షణమే పట్టాలు ఇచ్చి ఇల్లులు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని, టిడ్కో గృహాల లబ్దిదారులకు వెంటనే ఇవ్వాలని రిలే నిరాహార దీక్షలు చేసి ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రెడ్డం భాస్కర రావు, కోరుప్రోలు శ్రీను, నల్లా శ్రీను, కౌన్సిలర్‌లు రాయుడు శ్రీను, కోళ్ళ బంగారు బాబు, అల్లవరపు నగేష్, మాజీ కౌన్సిలర్ బోడపాటి పద్మ, నాయకులూ వియ్యపు రమణ రాజు, అలపు దొరబాబు, ఆలం సూరిబాబు, చెల్లూరి అశోక్, సీరం భద్రరావు, చవ్వకుల రాజా, వరద సత్తిబాబు, పిల్లి చిన్న, కొండేపూడి సూర్యప్రకాష్, దేవరపల్లి రామారావు, సోము సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కుర్చీలు అందజేత

విశాలాంధ్ర - ముసునూరు: సేవా దృక్పథంతో ,సేవ చేయాలనే ఉద్దేశ్యంతో తను ఉద్యోగం చేస్తున్న పాఠశాలకు రూ.పది వేలతో కుర్చీలు అందజేశారు ప్రధానోపాధ్యాయులు ఎ.సునీలారెడ్డి . గురువారం మండలంలోని ముసునూరు జిల్లా పరిషత్ వున్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ.సునీలా రెడ్డి కుర్చీలు అందచేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల సహకారాలతో పాఠశాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గంగుల నాగేశ్వరరావు, రత్నమాల, నాగమల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపి బస్సు యాత్ర విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని టిడిపి పోలవరం నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసరావు పేర్కొన్నారు. టిడిపి కొయ్యలగూడెం మండల అధ్యక్షుడు పారేపల్లి నరేష్ ఆధ్వర్యంలో కొయ్యలగూడెం పట్టణంలో వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ వద్ద నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో బొరగం శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, పోలవరం నియోజకవర్గంలో నిర్వహించే భవిష్యత్తు గ్యారెంటీ బస్సు యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవి, నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వరరావు,రాష్ట్ర కార్యదర్శి శిలం వెంకటేశ్వరరావు,దేవరపు శ్రీరామ్మూర్తి పోలవరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పారేపల్లి రామారావు, మొగపర్తి సోంబాబు,సుంకపల్లి సాయి, ఉండవల్లి సోమ సుందరం, ఏలూరు జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కుంజా సుభాషిని, పరిమి రాంబాబు, కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణ, నియోజకవర్గంలో ఉన్న అన్ని మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అఖండ అన్నసమారాధన

విశాలాంధ్ర-వీరవాసరం: స్థానిక మద్దాల రామకృష్ణమ్మ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా వారి 14వ వార్షిక మహోత్సవాల ముగింపు సందర్భంగా గురువారం ఆలయం వద్ద అఖండ అన్నసమారాధనను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాథుని ఆలయాన్ని విద్యుద్దీపాలంకరణ, ప్రత్యేక పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. సాయిబాబాకు ప్రీతిపాత్రమైన రోజు గురువారం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది.

ఈ సందర్భంగా స్వామివారిని వేలాదిమంది భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో పూజారి వంశీచే స్వామివారికి తెల్లవారుజాము నుండిప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు బాబా వారి మధ్యాహ్న హారతి కార్యక్రమం అత్యంత నయనానందకరంగా జరిగింది.

అనంతరం మహిళలచే విష్ణు సహస్రనామ పారాయణం, సాయినామ సంకీర్తనలు, భజనలు నిర్వహించారు. మండలంలోనే ప్రత్యేకగుర్తింపు కలిగిన వీరవాసరం మద్దాల రామకృష్ణమ్మ పాలిటెక్నికల్ కళాశాల ఆవరణలో వేంచేసియున్న శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయం వద్ద నిర్వహించిన అన్నసమారాదనలో భక్తులు వేలాదిగా పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

మాలల ఆత్మీయ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వానం

విశాలాంధ్ర - ఉండ్రాజవరం: తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరగనున్న మాలల ఆత్మీయ సమావేశానికి మర్యాదపూర్వక ఆహ్వానం పలికేందుకు టిడిపి ఎస్సీ స్టీరింగ్ కమిటీ మెంబర్ రాజేష్ మహాసేన గురువారం వేలివెన్ను విచ్చేశారు. మంగళవారం, మంగళగిరిలో జరగనున్న సమావేశానికి నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బూరుగుపల్లి శేషారావు ను ఆహ్వానించేందుకు రాగా ఆయన అందుబాటులో లేకపోవడంతో ఆయన సోదరుడు, వేలివెన్ను ఉపసర్పంచ్ బూరుగుపల్లి శ్రీనివాసరావు ను కలిసి ఆహ్వానం పలికినట్లు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గం లోని మాల సామాజిక వర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి రావాలని రాజేష్ కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేలివెన్ను పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసేన అధినేత దృష్టికి పంచాయతీ సర్పంచుల సమస్యలు

విశాలాంధ్ర - కాత్రేనికోన : గ్రామ పంచాయతీల సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యల పై ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య ప్రధాన కార్యదర్శి రంబాల రమేష్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను కలసి వివరించారు. వారాహి యాత్రలో భాగంగా జన సేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ముమ్మిడివరం వచ్చిన సందర్భంగా ఆయన కలిశారు. తాము సర్పంచులుగా ఎన్నికైనా ప్రభుత్వ తప్పుడు విధానాలు, ఏకపక్షంగా నిధుల మళ్లింపు కారణంగా ప్రజలకు ఏ అభివృద్ధి పనులు చేయలేకపోతున్నామని రమేష్ జనసేన అధినేత దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ప్రభుత్వ పాలనలో తాము ఉత్సవ విగ్రహాలుగా మాత్రమే మిగిలామన్నారు. 14,15 ఆర్థిక సంఘం నిధులు, ఎన్ఆర్ఈ జిఎస్ మాచింగ్ గ్రాంట్స్ వెంటనే విడుదల చేయించాలని, ఓఎన్‌జీసి సిఎస్ఆర్ నిధులు లోకల్‌గా ఖర్చు చేసేలా చూడాలని కోరారు.

మంచినీటి ఎద్దడిపై వినతి పత్రం

విశాలాంధ్ర - కరప : కరప మండలం కరప గ్రామ శివారు ప్రాంతం పేపకాయల పాలెం గ్రామంలో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొందని జనసేన పార్టీ నాయకులు భోగి రెడ్డి కొండబాబు, బందారు మురళీకృష్ణ, భోగి రెడ్డి గంగాధర్, యాళ్ల పండు ఆధ్వర్యంలో ఇన్చార్జ్ ఎంపీడీవో భీమశంకర్‌కు వినతి పత్రం అందించారు. గత పది రోజులుగా సురక్షిత మంచినీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్ మంచినీటి చెరువులు గాని ఆర్వో ట్యాంకులు గాని శుభ్రత లేక మంచినీరు దుర్గంధపు వాసన వస్తున్నాయని, దీంతో టైఫాయిడ్, కలరా, అమీబియాసిస్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తక్షణమే అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

ప్రజలకు మోయలేని భారంగా విద్యుత్ చార్జీలు

విశాలాంధ్ర - సీతానగరం: ప్రజలకు మోయలేని భారంగా విద్యుత్ చార్జీలు పెరిగాయని సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పలివెల వీరబాబు అన్నారు. సీతానగరం మండలం పార్టీ కార్యాలయంలో గురువారం వీరబాబు విలేకరులతో మాట్లాడుతూ పెరిగిన విద్యుత్ ఛార్జీలతో సామాన్య,మధ్య తరగతి ప్రజలపై పెద్ద ఎత్తున భారం పడుతుందన్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలతో పాటు గ్యాస్ సిలెండర్ ,పెట్రోల్ మరియు డీజిల్ ధరలు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ లాంతర్లతో బతికే రోజులొచ్చాయనీ దుయ్యబట్టారు. ఇప్పటికే ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచడాన్ని పార్టీ తరపున వ్యతిరేకిస్తున్నారు. అలగే పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా అనేక రకాల పన్నుల ఛార్జీల పెంపుతో రాష్ట్ర ప్రజలపై అధికార పార్టీ వరుస భారాలు మోపుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం పెరిగిన చార్జీలు వెంటనే తగించక పోతే ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి వెనుకాడబోమని హెచ్చరించారు.

విద్యుత్ చార్జీలు తగ్గించాలని ధర్నా

విశాలాంధ్ర - ఏలేశ్వరం : పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఐ ఎంఎల్, సిపిఎం, వామపక్షాలు ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చౌక్ సెంటర్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఏపీ ట్రాన్స్ కో కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. ఆ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ఏడుసార్లు కరెంటు చార్జీలు పెంచడం జరిగిందని సామాన్యుడికి పెనుభారం అయిందని ఎద్దేవా చేశారు. పెరిగిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలంటూ ప్రజలపై విద్యుత్ ఛార్జీలు పేరిట వేలకోట్ల రూపాయలు భారం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏగుపాటి అర్జున్‌రావు ఏగుపాటి అర్జునరావు, పాకల పాటి సోమరాజు, వేమగిరి దొంగబాబు, పెద్దపాటి నాని, శీలు బాలమ్మ, ఖండవెల్లి చినరాజు, కాళ్ళ వీరులు, ఆరగల్లు కామరాజు, ఇంటి గురయ్యా, జెడ్డా నూకరాజు, నేలపాటి అప్పారావు, కిలాడి నాగమణి, అవిటి నాగరాజు, ముప్పిడి సుశీల, మిరియాల లక్ష్మి, చింతపల్లి రాజులమ్మ, బొడ్డు భద్రమ్మ తదితరులున్నారు.

తల్లిదండ్రుల్ని ఆదరించాలి

విశాలాంధ్ర - గోపాలపురం : వృద్ధాప్యంలో ఉన్న వృద్ధ తల్లిదండ్రులను ప్రేమతో, వారిని ఆదరించాలని జడ్పీటీసీ సభ్యురాలు కాకులపాటి లలిత, శ్రీను సూచించారు. మండలంలోని బీమోలు గ్రామంలో జడ్పిటిసి సభ్యురాలు కాకులపాటి లలిత శ్రీను దంపతుల 18వ వివాహ వార్షికోత్సవ మహోత్సవం సందర్భంగా వృద్ధుల మధ్య కేకు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఆమె స్వగృహంలో 50 మంది వృద్ధులకు దుస్తులు, మిఠాయిలు, పంచిపెట్టారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వృద్ధాప్యంలో ఉన్న వృద్ధులను ప్రేమతో పెంచుకోవాలని,. వారు ప్రేమాభిమానాలతో మనల్ని ఉన్నత స్థాయిలో నిలిచేందుకు,ఎన్నో కష్టనష్టాలు అనుభవించి మనల్ని ఈ స్థాయికి తీసుకురావడానికి ఎన్నో బాధలు ఇబ్బందులు పడి ఉంటారని, అందుచేత వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను వృద్ధాశ్రయాల్లో చేర్పించకుండా మనమే ఆప్యాయతతో ఇంటివద్ద పెంచుకోవాలని సూచించారు. జడ్పిటిసి కాకులపాటి లలితా శ్రీనుకు మండలంలోని ప్రముఖ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

లబ్దిదారులకు ముప్పిడి సంఘీభావం

విశాలాంధ్ర-దేవరపల్లి: ఎందుకు పనికిరాని భూమిని కొనుగోలు చేసి ఇళ్ల పట్టాలకు ఎందుకు ఇచ్చారని గోపాలపురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు ఇండ్ల పట్టాల మాకు వద్దు ధర్నాచేస్తున్న లబ్ధిదారులను ఆయన కలుసుకొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వర్షపు నీరు నిలవ ఉండే ఈ భూమి ఇండ్లు నిర్మించుకోవటానికి పనికిరాదని ఆయన విమర్శించారు కృష్ణం పాలెం దుమ్మంతును గూడెం సుబ్బరాయపురం గ్రామాలకు చెందిన 152 మంది లబ్ధిదారులు ఎంతో నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు నాలుగు సంవత్సరాల క్రితం కోటి ఆరు లక్షల రూపాయలు చొప్పున కొనుగోలు చేసిన నట్లు సమాచారం మనీఈ భూమి ఎందుకు పనికిరాదని ఆయన వెల్లడించారు తాము కూడా గతంలో బంధపురం దుద్దుకూరు ఎర్నగూడెం గ్రామాలలో జగనన్న ఇండ్లపట్టాలకు ఇచ్చిన భూములలో తాము చేపలు పట్టామని ఆయన గుర్తు చేశారు అధికారులు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఇచ్చి ఇండ్లు కట్టుకోమంటున్నారని ఇది ఎక్కడ న్యాయమని ప్రశ్నించారు మోకాలు లోతు నీటిలో ఇండ్లు ఏ విధంగా నిర్మించుకుంటారని ముప్పిడి ప్రశ్నించారు ఈ సందర్భంగా ఆయన ఇండ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని పరిశీలించి అసహనం వ్యక్తం చేశారు ప్రభుత్వం వెంటనే గ్రామం సమీపంలో భూమి కొనుగోలు చేసి లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు పాటు తాము ఒక్కొక్కరికి 50,000 ఇస్తామని అయినా ఇండ్లు నిర్మించుకుంటారా అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ధర్నా చేస్తున్న మహిళలకు సంఘీభావం తెలిపారు.

సూర్యారావు స్ఫూర్తితో పోరాటాలు కొనసాగించాలి

విశాలాంధ్ర - పెద్దాపురం : కార్మిక నాయకుడు, సిపిఎం సినియర్ నాయకులూ కామ్రేడ్ యాసలపు సూర్యారావు సూర్తితో కార్మికుల పక్షాన పోరాటాలను కొనసాగించాలని సిపిఎం మాజీ పార్లమెంట్ సభ్యులు, జాతీయ నాయకులు పెనుమల్లి మధు అన్నారు. సూర్యారావు 11వ వర్ధంతి సందర్భంగా వర్ధంతి సభ యాసలపు సూర్యారావు భవనంలో సిపిఎం మండల కార్యదర్శి నీలాపల సూరిబాబు అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా మధు హాజరయ్యారు. ఈ సందర్భంగా 9 ఏళ్ళ బీజేపీ పాలనా -తీరుతెన్నులు అనే అంశం పైన సదస్సు నిర్వహించారు. సూర్యారావు కార్మిక వర్గాన్ని కుల మతాలకు అతీతంగా ఒకటిగా చేసారని అన్నారు. ఏ కులంలో ఉన్నా, ఏ మతం లో ఉన్నా కార్మికవర్గం అంత ఒకటే అని సూర్యారావు పోరాటాల ద్వారా నిరూపించారని అన్నారు. పెద్దాపురం పట్టణంలో దశాబ్ద కాలం పాటు మున్సిపల్ కౌన్సిలర్‌గా పని చేసి ఏ ఒక అవినీతి లేకుండా పరిపాలన చేసారని అన్నారు. ఇళ్లస్థలాలు ఇపించడం, మంచినీటి సమస్యను పరిష్కరించడంలో కృషి చేశారన్నారు. రైస్ మిల్ వర్కర్లను ఒకేతాటి పైకి తీసుకు వచ్చిన నాయకుడన్నారు. నేడు దేశంలో బీజేపీ పరిపాలన కార్పొరేట్లకు కొమ్ము కాసేదిగా ఉందని అన్నారు. రాష్ట్రములో బాబు, పవన్, జగన్‌లు బీజేపీగా ఉంటున్నారన్నారు. కరెంటు చార్జీలు పెంచి ప్రజల నడ్డి విరిచే పనిలో రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఉందని అన్నారు. రాబోయేదంతా పోరాటాల కాలమని అందుకు సన్నధం కావాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు దువ్వ శేషబాబ్జి, కరణం ప్రసాదరావు, సిపిఎం మండల నాయకులు సిరిపురపు శ్రీనివాస్, కేదారి నాగు, సిపిఎం కాకినాడ నగర నాయకులూ పలివెల వీరబాబు, పాల్గొన్నారు. ప్రజానాట్యమండలి కళాకారులు డి సత్యనారాయణ, ఆర్ వీరాజు, డి కృష్ణ, సిరిపురపు బంగారు రాజు, అమృత, నమ్రత, పూజిత, సావిత్రి, లక్ష్మి, నిఖిల తదితరులు పాల్గొన్నారు.

భీమేశ్వర లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట శ్రీ భీమేశ్వర లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయమని లయన్స్ జిల్లా గవర్నర్ మాటూరి మంగతాయారు అన్నారు. గురువారం లయన్స్ జిల్లా గవర్నర్ మంగతాయారు అధికార పర్యటనలో భాగంగా సామర్లకోట లయన్స్‌క్లబ్‌లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సామర్లకోట క్లబ్ ప్రెసిడెంట్ సిరివరపు సుధారాణి, కార్యదర్శి సేపేని సురేష్, ట్రెజరర్ గిడుతూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గవర్నర్ మాటూరు మంగతాయారు మాట్లాడుతూ జిల్లా క్లబ్ సమాజ సేవ విషయంలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో పయనిస్తుందన్నారు. జిల్లా క్లబ్ ద్వారా ఎప్పటి వరకు 15 మెగా ఈవెంట్స్ నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. కేవలం జిల్లా పరిధిలోని అన్ని క్లబ్బుల్లో ఉన్న సభ్యులందరి సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెకండ్ వైస్ గవర్నర్ ఈదల ఈశ్వర కుమార్, లైన్స్ నాయకులు కర్రీ ఆదినారాయణ రెడ్డి, మేక శీను, మాజేటి కృష్ణ, బడుగు బాబి, విజయ భాస్కర్ రెడ్డి, గుండు శంకర్రావు, కొర్లమండ వీరభద్రరావు శ్రీవాణి దంపతులు, ఎం విజయలక్ష్మి, డి రాజు మాస్టర్, క్లబ్ పరిధిలోని అందరు నాయకులు, సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వారాహి యాత్ర విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు

విశాలాంధ్ర - ముమ్మిడివరం : వారాహి యాత్రలో భాగంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ముమ్మిడివరంలో చేపట్టిన వారాహి యాత్ర, బహిరంగ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ జనసేన నాయకులకు, జనసేన కార్యకర్తలకు, వీర మహిళలకు, అభిమానులకు, ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఐక్యంగా ప్రతిఘటించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : దళితుల, బలహీన, మహిళలపై అణగారిన వర్గాల మీద అత్యాచారాల దౌర్జన్యాలను ఐక్యంగా ప్రతిఘటించాలని దళిత హక్కుల పోరాట సమితి నాయకులు యర్రంశెట్టి ఈశ్వరరావు పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా చెరుకుపల్లి శివారు ఉప్పరపాలెం వద్ద ఉప్పల అమర్నాథ్ అనే 15 ఏళ్ల బాలుడ్ని అక్కని లైంగికంగా వేధిస్తున్న వ్యక్తిని నిలదీసినందుకుగాను అక్కడికక్కడే బాలుడిపై పెట్రోల్ పోసి నిప్పంటించిన ఘనత మరవక ముందే, మచిలీపట్నం మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన బాలికను హాస్టల్లో ఉన్న బాలిక ద్విచక్ర వాహనంపై తీసుకుని వెళ్లి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి ఒడిగట్టిన ఘటన ఈ బాలిక హాస్టల్లో ఉండగా హాస్టల్ వార్డెన్ స్కూటర్ మీద తీసుకొని వెళ్లడం దీనికి రాజకీయం రంగు పులుము కోవడం సభ్య సమాజం ఆలోచించాలని, విశాఖపట్నం ఎంపీని భార్య, కుమారుని ఇంట్లోనే నిర్బంధించి వాళ్లపై దాడి చేయడం, కడపలో డాక్టర్ ఇంకా రాష్ట్రంలో పల్చోట్ల దాడులు పెరిగిపోతున్నాయని పోలీస్ వ్యవస్థ పట్టినట్టుగా వ్యవహరిస్తుందని ఈ తిరుపట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. ఈ ఘటనలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకి కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ సీనియర్ నాయకురాలు దేవా భక్తుని నిర్మల, సిపిఐ సీనియర్ నాయకులు మోదుమూడి రామారావు, ఓడుగు చైతన్యకుమార్ మోదుమూడి నాగరాజు, తురక లక్ష్మణరావు, ఓడుగు రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.